నియోజకవర్గంలో మొత్తం 2,29,399ఓటర్లు

- రెవెన్యూ డివిజన్ అధికారి నాగరాజు

కొల్లాపూర్,అక్టోబర్ 4: కొల్లాపూర్ నియోజకవర్గంలో కొత్త ఓటర్ల నమోదుతో పాటు కలిపి మొత్తం 2,29,399 మంది ఓటర్లు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తుది ఓటర్ల జాబితాను బుధవారం విడుదల చేశారు. వాటి వివరాలను స్థానిక ఆర్డీవో, సహాయ ఎన్నిల రిటర్నింగ్ అధికారి నాగరాజు వెల్లడించారు. నియోజక వర్గంలో పురుష ఓటర్లు 1,16,975మంది, మహిళా ఓటర్లు 1,12,420 ఉం డగా ఇతరులు నలుగురు ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ స్టేషన్లు 269ఉన్నాయి

మండలాల వారీగా ఓటర్ల వివరాలు

పెద్దకొత్తపల్లి మండలంలో 54పోలింగ్ కేంద్రాలు ఉండగా పురుషులు 23,792, మహిళలు 23,056 ఉండగా ఇతరులు ముగ్గురు ఉన్నారు. మండలంలో మొత్తం ఓటర్లు 46,851మంది ఉన్నారు. కోడేరు మండలంలో 40 పోలింగ్ కేంద్రాలు ఉండగా పురుషులు17,202, మహిళలు 16,345 మొత్తం ఓటర్లు 33,547 ఉన్నారు. పాన్‌గల్ మండలంలో 43పోలింగ్ కేంద్రాలు ఉండగా పురుషులు 20,449 , మహిళలు 19,295 ఉండగా ఇతరులు ఒకరు ఉన్నారు. మండలంలో మొత్తం ఓటర్లు 39,745మంది ఉన్నారు. వీపనగండ్ల మండలంలో పోలింగ్ కేంద్రాలు 28ఉండగా, పురుషులు 11,470, మహిళలు 11,044 ఉండగా మొత్తం ఓటర్లు 22,524మంది ఉన్నారు. చిన్నంబావి మండలంలో పోలింగ్ కేంద్రాలు 30 ఉండగా, పురుషులు 12,003, మహిళలు 11,817ఉండగా , మొత్తం ఓటర్లు 23,820 మంది ఉన్నారు. పెంట్లవెల్లి మండలంలో పోలింగ్‌కేంద్రాలు 20 ఉండగా పురుషులు 8,718, మహిళలు 8,357 ఉండగా మొత్తం ఓటర్లు 17,075 మంది ఉన్నారు. కొల్లాపూర్ మండలంలో పోలింగ్ కేంద్రాలు 54 ఉండగా పురుషులు 23,341, మహిళలు 22,506, మొత్తం 45,847 మంది ఓటర్లు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 4: మండలంలోని వెన్నచర్ల గ్రామంలో ఐదురోజుల కిందట గ్రామ మత్స్యశాఖ అధ్యక్షుడు అర్జునయ్య మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సాయంతో గ్రామ మాజీ సర్పంచ్ పవన్‌కుమార్‌శర్మ రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అనారోగ్యానికి గురైన కుటుంబాలను ఆదుకునేందుకు ఎమ్మెల్యే బీరం ఎల్‌వోసీలు, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

'అండగా ఉంటా.. అధైర్య పడొద్దు'

చిన్నంబావి, అక్టోబర్ 4 : మండలంలోని పెద్దదగడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శ్రీనివాసాచారి కొంతకాలంగా అ నారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే సతీమణి బీరం విజయమ్మ భౌ తికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధైర్యపడొద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం ఆర్థిక సా యాన్ని అందించారు. అలాగే వెల్టూరు గ్రామంలోని అనారోగ్యం తో మృతి చెందిన ప్రతాపరెడ్డికి పూలమాల వేసి నివాళులర్పించరు. కా ర్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, ఉపసర్పంచ్ చిన్న కొండయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీధర్‌రెడ్డి. ఇంద్రసేనా రెడ్డి, చిన్నారెడ్డి. సుధాకర్‌రెడ్డి, మహిచంద్ర, నాయకులు పాల్గొన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి

వీపనగండ్ల, అక్టోబర్4: ఎంపీవో(మండల పంచాయతీ అధికారి) బద్రీ నాయక్ హత్య దారుణమైన చర్యగా మండల సర్పంచులు నర్సింహారెడ్డి, మౌలాలీ, రఘునాథ్‌రెడ్డి, విజయ్ కుమార్, రవీందర్‌రెడ్డి, రామేశ్వర్‌రావు, నారాయణ అభిప్రా యపడ్డారు. బుధవారం వనపర్తి సమీపంలో పట్టపగలు హత్యకు గురి చేసిన దుండగలను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయంన్యాయం చేయాలని సంబంధిత అధి కారులను వారు కోరారు.

మండల సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 4:మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులను సభలో చదివి వినిపించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధిని సభ దృష్టికి తెచ్చారు. ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, ఎంపీడీవో కృష్ణయ్యలు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు అధికారులు చేపడుతున్న అభివృద్ధి పనులకు చేదోడువాదోడుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు ఉన్నారు.

భక్తుల ఇలవేల్పు మైసమ్మ తల్లి

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడి నిరంజన్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 4: భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం మైసమ్మ తల్లి అని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ ఆలయ నూతన భవనాన్ని మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు బాజాభజంత్రీలు, విద్యార్థుల నృత్యాల మధ్య స్వాగతం పలికారు. అనంతరం వారు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మైసమ్మతల్లికి నూతన గుడి నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో రూ.2.35 కోట్లలతో ఎండోమెంట్ ద్వారా మంజూరు చేయించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయించి ప్రారంభించినట్లు పేర్కొన్నారు .మైసమ్మతల్లి ఆశీస్సుతో మూడోసారి సీఎం కేసీఆర్ సీఎం కావాలని, మంత్రి నిరంజన్‌రెడ్డి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, విజయం సాధించాలని మైసమ్మను కోరుతున్నట్లు వారు తెలిపారు.

పెద్దకొత్తపల్లి మండలానికి జూనియర్ కళాశాల

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పెద్దకొత్తపల్లి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించినట్లు మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కావాలని ఎన్నోఏండ్లుగా ఎదురు చూస్తున్న ప్రజల ఆకాంక్ష ఎమ్మెల్యే బీరం చొరవతో నెరవేరిందన్నారు. సీఎం కేసీఆర్, విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి ప్రభుత్వ జూనియర్ కళాశాల విషయాన్ని తీసుకెళ్లి మంజూరు చేయించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, కేటీఆర్‌ల పూర్తి సహాయసహకారాలతో కొల్లాపూర్ అభివృద్ధి ఎమ్మెల్యే బీరంతోనే సాధ్యమని మంత్రి తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలు మంత్రి నిరంజన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మైసమ్మతల్లి సన్నిధిలో మంత్రిచే కేక్ కట్‌చేసి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, ఎండోమెంట్ అధికారులు రంగారావు, మారుతి, రైతు సమితి అధ్యక్షుడు నాగరాజు, సింగిల్‌విండో చైర్మన్ రాజగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు గణేశ్‌రావు, కోడేరు మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రసాద్‌రావు, ఉప సర్పంచ్ అజయ్ ఉన్నారు.

పెద్దవాగు చెక్‌డ్యాంలో జలాలకు పుష్పాభిషేకం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి,ఎమ్మెల్యే బీరం

మారెడుమాన్‌దిన్నె సర్పంచ్, ఉప సర్పంచ్‌లను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్‌వన్

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 4: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ అని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మారెడుమాన్‌దిన్నె గ్రామంలో సర్పంచ్ సునీత, శ్రీకృష్ణాచారితోపాటు ఉప సర్పంచ్ కొండల్‌రావు, 150మంది కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో వీరికి మంత్రి నిరంజన్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మారెడుమాన్‌దిన్నె సమీపంలోని ఉన్న మారెళ్ల మైసమ్మ వద్ద నూనతంగా నిర్మించిన చెక్‌డ్యామ్ వద్ద పొంగిపొరలుతున్న నీటిలో పూలు వదిలి పూజలు చేశారు. అనంతరం మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణానది పక్కనే ఉన్నా గ్రామాలకు సాగునీరు, తాగునీరు నీటిని గతంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు అందించలేకపోయారన్నారు. నేడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సంకల్పంతో సీఎం కేసీఆర్‌తో మారెళ్ల మైసమ్మ డ్యామ్‌కు నిధులు మంజూరు చేయించి తక్కువ కాలంలో పనులు పూర్తి చేయించిన ఘనత దక్కిందన్నారు. కొల్లాపూర్‌ను అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో ఎమ్మెల్యే పట్టుదలతో ఉన్నారని, మరోసారి ఆయనిని ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే బీరంలను శాలువాలతో సర్పంచ్ సునితశ్రీ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరిరావు సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, రైతు బంధు మండల సమితి అధ్యక్షుడు నాగరాజు, సింగిల్‌విండో చైర్మన్ రాజగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

చెక్‌డ్యాంతో పులకరించిన మంత్రి సింగిరెడ్డి, ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్,అక్టోబర్ 4: కొల్లాపూర్ నియోజకరవ్గంలోని పెద్దకొత్తపల్లి మండలం నల్లమల అటవీ సరిహద్దులో చంద్రబండ తండా సమీపంలో పెద్దవాగుపై రూ.3 కోట్ల వ్యయంతో చెక్‌డ్యాంను నిర్మించారు. ఎగువన నల్లమల అడవుల నుంచి వరద నీరు పొంగిపారుతున్న ఈ చెక్‌డ్యాంను బుధవారం మంత్రి నిరంజన్‌రెడ్డి , ఎమ్మెల్యే ప్రారంభించి పుష్పాభిషేకం చేశారు. అనంతరం మంత్రి , ఎమ్మెల్యే, అధికారులు చెక్‌డ్యాం వద్ద ఫొటోలుదిగారు.

సర్వమతాలకు సమప్రాధాన్యం

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- కొల్లాపూర్‌లో బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

కొల్లాపూర్,అక్టోబర్ 4 : ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ అన్ని మతాలు, కులాల వారికి సమ ప్రాధ్యానం ఇస్తూ అన్ని వర్గాల సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం వేర్వేరుగా మహిళలకు చీరలు, యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే బీరం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు సీఎం కేసీఆర్ చిరు కానుకగా బతుకమ్మచీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సర్వమతాల పండుగలను ఘనంగా జరుపుకొంటున్నామని ఎమ్మెల్యే బీరం పేర్కొన్నారు. ఆడబిడ్డలకు దసరా కానుకగా బతుకమ్మ చీరలు గ్రామాల వారీగా అందజేయాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నిరంతరం శ్రమిస్తే విజయం సిద్ధిస్తుందన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామీణప్రాంతాల నుంచి క్రీడాకారులను ప్రోత్సహించడమే దీన్ని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని, ప్రతిభావంతులుగా రాణించాలన్నది సీఎం కేసీఆర్ ఆకాంక్షని ఎమ్మెల్యే బీరం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో నాగరాజు, తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీపీ భోజ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ చారి, వైస్ చైర్‌పర్సన్ మహిముదాబేగం, జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు గాలియాదవ్, ఎంపీడీవో చెన్నమ్మ, ఎంపీవో మనోహర్, మున్సిపల్ కమిషనర్ రాజయ్య,గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి